# మాయలోకం ::

రచన :
బులుసు...శాస్త్రి

*

సంఘం అనే మహాభూతానికి పడి సమాజంలో భరింపరాని బాధపడుతున్నది నీరజ—

ఈ తేరని చిన్నతనంలోనే భర్తనుకోల్పోయి ఉపవాసములతోనూ— విచారంతోనూ — కృంగి కృశించి పోతున్నది. మానవజీవిత వికాసంలో అణుమాత్రమైన పొందియెరుగని ఆ నిర్భాగ్య నీరజ వాంఛాయుత ప్రకృతిని ఎదిరించలేకుండావుంది—

ఒక్కొక్కప్పుడు యీజాతి నియమాలను— కొసకు తల్లిదండ్రులను కూడ విడిచిపెట్టి ఆనంద రసానుభూతికోసం దూరంగా—ఎవరికీ కనిపించనంతదూరంగా—పోదామనుకుంటూవుండేది—

కాని—కొద్దిరోజుల్లోనే యిది సాధ్యమైన విషయంకాదని సమాజపు సంకెళ్ళవల్ల తెలుసుకుంది.

ఉదయమే లేవటం...గోమయంతో, ఇల్లూ వాకిలీ శుభ్రంచెయ్యటం, ఏటికివెళ్ళి కణుకుండెతో నీళ్లుతేవటము—ముప్పొద్దులా కుటుంబానికంతకీ వండిపెట్టడము, విశ్రాంతిసమయంలో యే కుశలాయకమో చదువుకోవడం—అంతేకాని ఓ తెల్లని బట్ట—చక్కని పడక— కమ్మని తిండి— ఇంకపైన మాట—వీటికి నోచుకోలేదు నీరజ.

ఈ జీవితవిధానం ఆమెకు దుర్భరంగా ఉంటుండేది. పాపం—ఏంచేస్తుంది.

ఇరుగుపొరుగు అమ్మలక్కలు సంసారంలోని మాధుర్యాన్ని తనివితీర అనుభవిస్తూవుంటే—ఏ పాపమూ ఎరుగని అనాధ నీరజ దుర్భరజీవిత విధానానికి తలయొగ్గి బానిసగా జీవిస్తున్నాది.

కాలంతోపాటు నీరజ స్వరూపంలో మార్పు రావటం మొదలుపెట్టింది—స్వార్థపరులు, సమాజ వ్యక్తులు—ఆమె సౌందర్యాన్ని అనుభవించడానికై ఆతృతగా ప్రయత్నిస్తున్నారు.

విప్పారిన గులాబీలు పొందులలోకి బానిసలై జొచ్చి బలైపోతున్న దృశ్యం—ఆమెహృదయంలో నాటుకునివుంది.

అయితే...??

ఆదిలోని ఆభాసం ఆమెలోంచి అంతరించిపోయింది. వాంఛ ఒకవైపు, ధర్మం మరోవైపు నిలబడి నీరజను అధికారస్వరంతో ఆజ్ఞాపిస్తున్నాయి.

పూర్వాచారపరాయణత...మూఢసిద్ధాంతాలు, నిరాశపడకం ఆమెను, ఆమె శరీరసౌందర్యాన్ని నీరసింపచేస్తూవుంటే, ప్రకృతి...వాతావరణం...ఆశ...నీరజ యవ్వనప్రాదుర్భావమును ఉత్తేజపరుస్తూవున్నాయి.

కాలగర్భంలో కొన్నినెలలు తిరిగిపోయేయి.

ప్రమోదకుమార్...సాహిత విజ్ఞాన వీధుల్లో విహరించి శాంతికోసం స్వగ్రామం చేసుకున్నాడు..

సాయంసంధ్యారుణ కిరణ సంయోగంవల్ల గగనమయూఖాలు వింతసోయగం విరజిమ్ముతున్నాయి. మలయానిలుడు నదిలోనుంచి చిన్ని కెరటాలకు ఆనందసుధ పంచిపెడుతున్నాడు...పచ్చని వరిచేలు...వాటివెనుకనున్న కొండలు...ప్రక్కనే గులకరాళ్లను తోసుకుంటూ ప్రవహిస్తూన్న...శలయేరు...అంతా ఆనందమయంగావుంది ప్రకృతి.

ఏటివడ్డున ఇసుక తిన్నెమీద కూర్చున్న ప్రమోదకుమార్ ప్రకృతి సౌభాగ్యాన్ని పరికిస్తున్నాడు...—

గడ్డిపువ్వులు చిన్నగాలికి కలుసుకో ప్రయత్నిస్తున్నాయి.

మామిడాకులమధ్యనుంచి తొంగితొంగి చూస్తున్న కోయిల విశ్వవిపంచి మీటి నిశ్శబ్దవాతావరణాన్ని సృష్టిస్తున్నాది.

నీరజ...బిందె చేతపట్టుకొనివచ్చింది యేటికి. ఆమెలోని తృష్ణాప్రవృత్తి ... ప్రమోదకుమార్‌ని చూట్టంతోనే పైకుబికి...ఆమె జీవితనాకను తిరుగ వేసింది...రెట్టించిన ఉత్సాహంతో, రెప్పవేయకుండా అలానే చూస్తూవుండిపోయింది.

ప్రమోదకుమార్...నీరజ జీవితాన్ని ఆనంద ప్లుతంగా చేద్దామనుకున్నాడు ...—

నీరజ ప్రమోదకుమార్‌ని అండగా చేసుకొని శేషజీవితాన్ని సుందరరస రాస్యణిగా చేసుకుందామనుకుంటున్నాది.

వారి హృదయాలలో ... అనిర్వచనీయమైన ఆనందం ప్రవేశించి... ఆరెండు శరీరాలను యేకం చేసింది.

స్వార్థలోకం భరించలేకపోయింది.

ఫలితం ???

వెలి......స్వార్థపరులు నీరజను కులటగా భావించేరు—

ఆఆనంద జీవిన్మణివీచికలు వీచి వేటిని ఖాతరు చేయకుండా దూరంగా ఎగిరిపోయేయి—

సమాజం...చేసేదిలేక విషపునవ్వు నవ్వి ఊరుకుంది. సమాజంలోని వ్యక్తులు తలోమాట అన్నారు.

మాయలోకం...సమాజ స్వరూపం బయట పడింది—

అంతే......


బాల పుట్టినరోజు సంచిక ఆగస్టులో వస్తోంది

వెల రు. 1 మాత్రమే

వివరములకు :

మేనేజరు: ''బాల'' మైలాపూరు, మద్రాసు.






దేశస్వాతంత్ర్య సిద్ధియే

వీరుని దీక్షా కంకణము

బల పరాక్రమ వీర్య తేజోసంపన్నత్వమునకు దివ్య రసాయనము.

పండిత డి. గోపాలాచార్యులవారి

# జీవామృతము

ఆయుర్వేదాశ్రమమ్ లిమిటెడ్,

త్యాగరాయనగర్ :: మద్రాస్.